# మా ఊరి తత్వం

● పులికంటి కృష్ణారెడ్డి.

ఆ పొద్దు నాకొక జాబొచ్చింది.

"ఓ యబ్బా! ముంతక్కాళ్లొచ్చి నట్టు దీన్నొక యింతల్లో యింతగా యిచ్చు యిలంబరవని సెప్పకుంటా వుండావే? అప్పిటికి నీ కొక్కడికేనా జాబొచ్చింది. నువ్వు సెప్పకుండేదేది యింటా వుంటే ఈ పోస్టల్ డిపార్ట్‌మెంట్ దాంట్లో పన్జేస్తావుండే ఉద్దోగస్తులందురు నీ కోసరవే ఉణ్ణిట్టుగా వుండాదే? అంటా కేవలం జేసి పారేయబాకండి. అబ్బరంగా బిడ్డె పుట్తే గెడ్డ పారెత్తుకోండి సెవులుకుడ్తాం! అన్నెట్టుండాదని ఎక్కిరించబాకండి. సెప్పేది పెద్దగా యినిపించుకోండి. మల్లా గావాలంటే మీ యబ్బతోడు. మీ తలపాడు!



నువ్వు సెప్పేదేంది? మేవు యినిపించుకుండేదేందని కొట్టి పారేయబాకండి. అయినా అదీ నాయవే గదా? నాదే వుండాది. ఈ సీవలో యారాళంగా వుండే రాళ్లా రప్పల్లో ఒక రప్పను. నీళ్లే లేని బాయిలో కప్పను. తిండికి లేకండా 'అలో రావసెంద్రా'! అంటా అలవటించే బీదా బిక్కీ సేతిలో దుంకపడిన సిప్పను, పుడింగంటే అర్తం గూడా తెలవకుండా పాడు కూతలు కూసే పరుంబోకును!

అటుమంటోడి సేతి కొక్క జాబొచ్చిందంటే యింకేవుండాది? కుక్క నోటికి ఎవిక దొరికినట్టే గదా? అదా ఎవికను యిడ్సిపెట్లేదు. అట్టని కొరక లేందు. అందాజుగా ఆ కుక్క మాదిరైపోయ నాగెతి!

ఎవుడి కతన్నా ఎట్టైన్నా పోనీ గానీ మరీ ఆ పోస్టాపీసులో వుండాడొక నాయాలు. ఈడ్పీడ్పి కొలిస్తే జానకు నాలుగడ్డేళ్ల తక్కువగానే వుంటాడు. పేరు సుబ్బాయపిళ్ల. కర్న వోడుగదా నాయాలు. మణిసికి మాంత వయున పెగ్గి. మల్లా అవుపిస్తే సాలు. మావా! అంటా శానా మరేద వొలకబోస్తాదు. ఈ ప్రెబుత్వం

ప్రైజు

"మమ్మీ నాకు స్కూల్లో కోడికి మూడు కాళ్ళు అని చెప్పినందుకు ప్రైజ్ ఇచ్చారు"

"కోడికి రెండేనని చెప్పలేకపోయావా?"

"అదెట్లా? అందరూ నాలుగని చెప్పారు మరి"

హిమజారమణ

యీరుయింలకు వేయింలకు కూడా తోగ్గోసి సున్నం బెట్టింగా సరిపాయ. లేకుండా బోతే పట్టేదానికే పగ్గా లుండవనిపిస్తింది. మరీ వాడైతే - 'ఆ! నీ మొకానికి జాబెవుడు రాస్తాళ్లే? అట్టా మాచిర తల మాసినోడు ఎవుడైనా రాస్తే తెచ్చి మీ యింటి కాణ్ణే యిస్తాం గదా? గవర్నమెంటోళ్లు మా కెందుకు జీతాలిస్తా వుండేది? నువ్వెందుకు ఈన్నెగొడ్డు యింటిసుట్టూ పెళ్ళ సుట్టూ తిరిగినట్టు పోస్టాపీసు సుట్టూరా తిరిగేది? అంటా కసిరికొట్టావుండె.

అటువంటోడు నేను పోస్టాపీసు కాడికి పొయ్యే కుందికి నవ్వతా కడగా ఎత్తి పెట్టుకొణ్ణే జాబొగిబెత్తి నాసేతికిస్తే యింక నేనేవయిపోవాల? ఆ పోస్ట్ మేన్ నాకంటి కొక పియుంమాదిరి అగుపిస్తా వుంటే ఆ జాబు ఆయన సేతులారా యిస్తావుండే సట్టిపికట్టు మాదిర్తో తీసుకుంటి.

ఆ జాబు సేతిలో కొస్తానే అట్టా యిట్టా కదలకుండా ఆణ్ణే నిలబడుకోని సదువుకుణ్ణా! దోవలో నడస్తానే సదువుకుంటా వొచ్చినా. ఇంటి కొచ్చినా కన్నా ఆడబారేసుంటే సరిపోలా? అదెట్టా పారేసేది? అప్పుడే సెప్పనే సెప్తిని గదా? కుక్క నోటికి ఎలిక మాదిర్తో అయింది నా కతని!

ఇంట్లో కూసోని కూడా మాట మాటకు ఆ జాబెత్తి సదువుకుంటా వుంటే అది మా బాశాలి కంట్లో పడె!

బతుకులో అప్పటికే ఆపె సందేహం వాకు పాణ సంగటంగా రూపకారం అయిపొయ్యుండాది. అందుకే —

"ఎవుర్రాసిందా జాబు?" అనడిగె.

సెపేయచ్చుగదా? అహ! అడగతానే సెప్పేస్తే ఎట్టా? వొగిటని రొండని పించుకోకుండాబోతే అదొక జలమ్మా? జలమానికి పెట్నె పీడనా? అందుకే నీకెందుకు అంటా కసిరికొడ్తి.

మీరు నిజిం జెప్పినా యింటారు. అపద్దం జెప్పినా యింటారు. ఆ మాట్తో గూడా ఆడెవురో ఒక యింటావె జగడ వెట్టొస్తింది. జంగవయ్యా? అంటే బిచ్చింబెట్టి బొమ్మ ముండా! అన్నాడంట. అట్టా మాదిరైపాయ వాగెతి!

"ఎట్టెట్టా? నాకెందుకా? నాకే గాకుండా బోతే యింకే నా సవతిగ్గావొల్సొచ్చిందే? మొగుడి కొచ్చిన జాబు కత పెండ్లానికి తెలవకూడ్దంటే వాడేం మొగుడు? అదేం పెండ్లావే? సెప్పే! ఏ నా సవతి రాసిందే ఆ జాబు? - అంత అక్కరగా సదవతా వుండావు?" అంటాలగుసుకుందె.

నేను యింకా కొంచిం బిగుసుకుంటి!

"అహ! నాకు తెలవకుండా అడగతా ఉండా. ఈ ప్రెబుత్వం ఆస్తి హక్కును ఆడోళ్లకందురికీ యిచ్చి నట్టుగా మొగుళ్ల కొచ్చిన జాబులన్నీ పెండ్లాలకు తెలవాలని పట్టం గిట్టం జేసిపారేసిందా? అట్టయితే ముందుగా నువ్వు ఎలబారు. మీ యమ్మగారింటి మింద పడు. ఆస్తిలో సగం పంచుకోరా. మల్లా గావా లంటే ఈ జాబు సేతికిమ్మొడస్తా. నీ యిష్టం వొచ్చి

> ఆ పిచ్చికుక్క ఊళ్ళో వుంటే మీరంతా ఏం జేస్తావుణ్ణేట్టురా? అసలు కుక్కలతో వడేదే అగ సొట్టుగా వుంటే! పిచ్చి కుక్కల్తో వడేదంటే మాట్లా? ఈ పొద్దు యీపిల్లగాన్ని కరిస్తే రేపు యింగొ కన్ని కరిస్తింది...

నంత సేపు సదువుకో. నాకే అబ్బెంతరం లేదు!"

"వొరె వొరె వొరె! మొగోడంటే నువ్వేరా నా బంగారి మొగడా! వొగిటేసారిగా యాడికేడి కేసినా వురా? అయినా యిన్నేండ్లు కాపరం జేసి యింత మంది బిడ్డల్ను కనుక్కోని యిప్పుడు బొయ్ వాళ్లను ఆస్తి పంచీమని అడగాలంటే నీకు సిగ్గులేకుండా బోతే నాకన్నా సిగ్గుండక్కర్లే?"

"సిగ్గు! దాన్నిడ్సిపెట్టేసి ఎంత బాదపడ్తే యింత మంది బిడ్డలు ఈ దేశ జనాభాలో సేర్నారో నీకు తెలవదంటే? ఇంక నేనేడబోయ్ సావాల? ఎవుడ్తో బొయ్ సెప్పకోవాల?" అని అందావనుకోని నోటి దాకా వస్తే మింగుకోని -

"ఈ లోకంలో సిగ్గిడ్సి పెట్టేసిన్నా కొడుకులేనే సీకు సింతా లేకండా బతకతా వుండేది. ఈదికి పెద్దోళ్లెవరే? యిడ్సేసినోళ్లే గదే! 'సిగ్గు... అబిమానవు ... మట్టూ మరేద ... అంటా మాట్లాడే యదవ లంతా ఆ పూట కాపూట ల్యాట్రే గొట్టుకుంటా వుండార్లేయే!'

"ఇదే వన్నా కొంపా? కోర్టట్టా?" అంటూ మా సిన్నపిల్ల సీన్లో కొచ్చె.

ఆ సిన్న పిల్ల సీన్లోకొచ్చిందంటే తెరపడి పోవా ల్సిందే! ఎందుకంటే -

దానికి ముక్కు మీదనే కోపం. ఒగిటంటే తక్కువ. రొండంటే జాస్తి. అబ్బని సూసేదిలే..

## తేడా

పెద్ద మనిషి:—అప్పు ఇచ్చిన వాడికీ, పుచ్చు కున్న వాడికీ తేడా ఏమిటి?

మరో పెద్ద మనిషి:—అప్పు యిచ్చిన వాడికి జ్ఞాపక శక్తి ఎక్కువ. పుచ్చుకున్న వాడికి జ్ఞాపకశక్తి తక్కువ.

—భువన, మద్రాసు

అమ్మని ఎంచేదిలే. పట్టుకుణ్ణిందంటే సిన్నప్పుడు అమ్మలో అమ్మమ్మలో పోసిన వజతో కూడా వొదిలి పోవాల్సిందే! అందుకని ఆ అమ్మిని మంచి జేసు కుందావని-

"సూడమ్మా! ఎంగ్రెడ్డి జాబురాస్తే ఏ నా సవితి రాసిందని గిచ్చి జగడానికీడస్తా వుండాది. మీ యమ్మ! తెల్లార్తో యింకా పనీ పాటా లేనట్టుగా!"

మా బాశాలి కళ్లా వొకమాదిర్జూస్తా పురెక్కించే కుందికి -

"ఆ మాట అప్పుడే జెప్పి యాడ్సుంటే పోలా?" అంటా మూతి ముప్పై ఆరు తిప్పులు తిప్పె మా బాశాలి.

కావాలనుకోని తిప్పినా మూతి అన్ని వొంపులెట్టా తిరిగిందబ్బా? అనుకుంటూనే మా బాశాలి కత ఆడికిడ్సి పెట్టేసి మల్లా జాబుమింద దుష్టి పెడ్తి.

"అన్నా! పిలగోణ్ణి కుక్క కర్సింది. అది గూడా పిచ్చి కుక్కంటా వుండారు. దానికేవో శానా సూదు లెయ్ పించాలంట్నే! నేనెలబారొస్తా వుండా. నువ్వొక ఏడూళ్ల మణేగోడివి. ఈ పొద్దు పుత్తూరంటే రేపు సిత్తూరంటావు. అట్టా మాదిరి యాడికీ పోవద్దు సామీ, నీకు పుణ్ణెవుంటింది. పిలగోడికి సూదులెయ్ పించె ఏర్పాటేందో సూసినాక మల్లా గావాలంటే నీ యబ్బతోడు. యాడికన్నాబో. నీకు తెలవన్దేవుండాది? ఉప్పు గల్లు మాదిరి పీడొకడే గదా? అటువంటోడికి రారాని కష్టవొచ్చె. ఈ కష్టమ్నుంచి ఎత్తట్టా గెడ్డన బారేస్తే సచ్చి నీ కడపన పుట్తా. వొస్తావుండ గదా? అన్నీ నేర్లో మాట్లాడుకుందాం!"

ఈ నాలుగ్గీట్ల నలబైమాట్లు సదివే కుందికి ఎంగ్రెడ్డి కత సప్పుజల్లారిపాయ. వాడి కొడుకును కుక్క కర్సిన కత కప్పడిని పాయ. నా మణుసు మా ఊరికి మిందికి మల్లె!

మా ఊరంటే సటపట వయిన్దేనిగాదు!

ఆ ఊళ్లో మత్తేబులుంటారు. వాళ్ల మోపే తల కింద నీళ్లు తాగతావుండే మామూలు జనం వుండారు.

మేగాల్లో నీళ్ల దెచ్చే మొగలాయిలుండారు. ఎది టోణ్ణిడికి శారదంటే శారదు మంచినీళ్లు పుట్టించు కోలేని అంబేదుగులుండారు.

తడి గుడ్డల్తో గొంతులు కోసే మొగలాయి లుండారు. అట్టా కోస్తా వుంటే సూస్తా గమ్మునుండే కోపనాయాండ్లుండారు.

దేవుడేదుండాడని ఎగటాయించి మాట్లాడే వాళ్లుండారు. కనిపించిన రాతికి రప్పకు, పెట్టుకు పుట్టకు మొక్కే ఎర్రి ఎంగళప్పలుండారు.

నోట్తో నవ్వతా నొసిట్తో ఎక్కిరించే అతి తెలివి నాయాండ్లుండారు. నోరూ వాయీ రొండూ లేని దమ్మిడికి కొరగాని దద్దమ్మ లుండారు.

తంటలు బెట్టే వుంట తేరకతినే తగరారు మణను లుండారు. తగరారంటే ఆవడ దూరాన నిలబడి తవాసా జూసేవాళ్లుండారు.

మాటల్తోనే మసిబూసి మారేదు కాయజేసే

వాళ్లుండారు. మాయా మర్మం ఎరగని అమాయకు లుండారు.

నీళ్లకవతలికి బొయ్ సదివేసి వొచ్చినోళ్లుండారు. ఏలిముద్ర ఏసేత్తో ఎయ్యాల్నో తెలవకుండా మణిసిని ఎగాదిగా జూసే ఎర్రోళ్లుండారు.

ఓ యబ్బా! ఊరి మొగదాల గుంట కట్టు మింద సింత మానికింద నిలబడుకోని అయిద్రాబాద్ రాజకీయాలను అరిసేతల్లో డిల్లీ రాజకీయాల్ను ఆ సింత సెట్టుకే కాపుగాయించే సెట్టుకింద వకీళ్లుం డారు. పొగులు మాట్లు పన్చేటు రేత్రి మాట్లు నిద్దర పన్చేటని వైదొలికి పొయ్యే వాళ్లుండారు.

వంచిన నదువెత్తకుండా బూవమ్మతో పోరకలాడే వాళ్లుండారు.

వంచిన తలెత్తకుండా గుంట కట్టమింద, సలవ బండలమింద కూసోని పులిజూదం ఆడే పులవర్లుం డారు.

ఇన్దారం ఎందుగ్గానీ మా ఊళ్లో లేని మణిసి యింక ఈ ఎండలుగాసే బూమండలమ్మీద యాడ గానీ వుండడానికీల్లేదని రొమ్ము గుద్ది కావాలంటే సెప్పచ్చు.

అందుకే సింతసెట్ల కింద అయ్యిస్కూలు తెలుగులో సెప్పాలంటే ఉన్నత పాఠశాల గాలివాటంగా సాగిపోతా వుండాది. అయితే ఆ ఊళ్లో ఒక ఆసిపత్రి మాత్రం లేదు.

ఆసిపత్రి? ఎందుకుండాల? రోగాలు మణుసల గాక్కుండా మాకలకా వస్తాయి? వస్తాయి. వచ్చినవి వొచ్చినట్టే పోకుండా ఎల్లకాలం కూసోనుండ బోతాయా? అని ఆలోసించిన మహన్నబావులు పల్లెలు దేశానికి ఎన్నికలని సాతంత్రం వొచ్చినప్పటు న్నంచి సెప్తానే వుండారు. మనం యింటానే వుండాం.

సడేలే! ఆదేణ్ణో వొక మారుమూల కొంపలో ఆ దెవుణ్ణో ఒక ఎరిముండ మంత్రి కొడుగ్గాక పాయ. కదాన ఆ మంత్రికి సాయాన గాకుండా పోయ్‌నా ఏల్పిడిన అల్లుడైనా గాక పాయ. వాణ్ణే బొయ్ వొక కుక్క గరిస్తే దానికి ఈ దేశంలో వుండే జనమంతా ఎగబెట్టుకోని పోవాల్నా? పాయ్ ఏం జెయ్యాల? నువ్వు జెప్పేది బలే బాగుండాదే? మణుసులు మణుసుల్నే సంపుకోని సస్తావుంటే కుక్క కర్సిందానికి నువ్వేందో శానా వగస్తా సీది సీదేస్తావుండావే?'' అని మీరంతా అడగతారని నాకు తెల్సు.

మీరు నన్ను, నేను మిమ్మల్ను అడుక్కోవాల్సిందే తప్ప, మనమంతా వొగిళ్లై ఈ ప్రెబుత్వాల్ను నిల్దీసేటిగా వుంటే మన కర్మ యిట్టా ఎందుగ్గాల్తిందిలే?

అటువంటి దినం వొగిటొస్తిందని నమ్మకం లేకుండా బొయ్‌నా నమ్మకంగా మా ఎంగ్రెడ్డి మాత్రం వొస్తాడని నాకు తెల్సు.

అయితే ఎప్పడొస్తాడన్జెప్పేదే శానా కష్టం!

వస్తే ఎంటనే ఎలబారొచ్చేస్తాడు. లేకుండా బోతే ఆ మర్సటి దినం ఆ మర్సటి దినం ఎలబార్రావచ్చు. అదే సెప్పేదానికిలే. తీరా వచ్చినాక ఏవిరా? యింతా

> "మా ఊళ్ళో మత్తేబులుండారు. వాళ్ళ మోపేతల కింద నీళ్ళు తాగతావుండే మామూలు జనం వుండారు. మేగాల్లో నీళ్ళు దెచ్చే మొగరాయులుండారు. ఎదిటోణ్ణడిగి శారడంటే శారడు మంచినీళ్ళు పుట్టించుకోలేని అంబేదుగులుండారు.

లీశం జేస్తివే? అని అడిగినా వనుకో—

"ఏం జెయ్‌మంటావ్ సెప్పన్నా? ఆకుతోట తీగె దింపతా వుంటే పిలగోణ్ణే దావెమ్మా నాయాలి కుక్క గర్సె. ఈణ్ణే కుక్క కర్సిందని ఆ తోట్నట్టే నడిమింతరానయిడ్సి పెట్టేసొస్తే మల్లా మా బతుకులు కుక్కలపాలే గదా? అదట్టయ్ పొయ్యే కుందికి మిట్టబాయి కింద మిరప తోట మలమలా మాడిపోతా కంటబడె. దాని కట్టా తడింబుడింగా తడేసే టప్పటికి దినం తిరిగె. రాగి పైరు నాట్నానికి దుక్కిజేద్దామని బీడు తడి పెట్టుంటినా? అదెండిపోతిందని దాంట్లో మడకలు గట్టే కుండికి యీ యాశాయె!'' అంటా వొక రావాయిణం సదగతాడు.

వాడి యిబ్బందులు వాడివైతే యింక ఎదుర్జూసే వాడిబ్బందుండాదే? రావ! రావ! ఆ బాద పగోడిగ్గూడా వొద్దనిపిస్తుంది. అయినా వొక్క డవన పుట్టకుండా బొయ్‌నా అంతకంటే జాస్తిగా వొకిరి కొకరనుకుంటా బతికినోళ్ళం. ఇప్పడు పనియానికి వొదక్కుండాబోతే ఎట్టని ఎంగ్రెడ్డి కోసరం ఎదుర్జూస్తా కూసుంటి!

"ఇదింకా బలే బాగుండాదే? వొచ్చినోళ్ళకు వండి పెట్టుకుంటూ, రానోళ్లకు ఎదుర్జూస్తా కూసుంటే యీ కొంపింక కడతేర్నట్టే! ఆడెవురో ఎప్పడో 'దిగబడబోతాడని ఈ మొగోడు ఎదుర్జూస్తా కూసుండె. అయినా ఆ మాటన్నేల? దానికి రొండు రానేల?'' అంటూ మా బాశాలి శాట్లో గింజలు బోస్తే కోడి ముక్కుతో పొటిక్ పొటిక్‌మని పొడ్సి తిన్నెట్టు పొడస్తా వుండాది.

సీటికి మాటికి దేని మందనో సాటవ బెట్టి పొడస్తా వుంటే మా బాశాలి పొదువు మాట్లింటా అడపా దడపా వాడు రాసిన జాబెత్తి సదువు కుంటా వుంటే వాడు రానే వొచ్చె!

వాడు అడుగు యింట్లో బెట్తానే నే నదుగ్గదిపి! పదరా అబ్బారే! అంటే ఏందన్నో? లేడికి లేసిందే పరుగన్నెట్టుందే యవ్వారం? ఆ ఎర్ర బస్సులో కూలబడొచ్చే కుందికి నదువులే నల్ల బాగులైపాయ. నువ్వు రొంచేపు తట్టుకో సామీ! నీళ్ళో నిప్పలో కొటు కొట్టుకోనీ! పాణవట్టా కుదట బణ్ణే! మల్లా గావాలంటే ఎలబార్దాం!'' అంటూ కూలబడె.

సరే! వాడి మాటెందుగ్గాదనాలని నేను గూడా వాడ్తోగూడానే కూలబడి అన్నా? పిచ్చి కుక్క ఊళ్ళో వుంటే మీరంతా ఏం జేస్తా ఉన్నెట్టురా? అసలు కుక్కల్తో పడేదే అగసాట్టుగా వుంటే ! పిచ్చి కుక్కల్తో పడేదంటే మాట్లా? ఈ పొద్దు యీ పిలగోణ్ణే కరిస్తే రేపు యింగొకణ్ణే ఆ మర్సటి దినం యింగొకణ్ణే కరిస్తింది. ఇట్టా మాదిరి కరస్తా వుంటే ఎంత కాలమని మీరు గాజులు తొడుక్కొని సూస్తా వుంటారా?'' అనడిగే కుందికి—

వాడు నిట్టూర్సెరా నా తండ్రీ! వాడి ముక్కుల్లో గాలి ఊదన బుర్లో ఎలబారి పట్టెల బారె! దగ్గిర దావాదంలో దీపెంగిపెం ఎలగతా ఉణ్ణుంటే మాటలో మలిగిపోవు. అంతలావు నిట్టూర్పి మా బాశాలిచ్చిన మంచినీళ్ళు వొక్క గుక్కలో తాగేసి మొకానికి పట్నె సెవట్ను పై సవకంతో తుడ్సేసి! అన్నా! దానికి పిచ్చిగదన్నా? మదం! అనె.

"మదం ముదిర్తే పిచ్చిగానీ లేరా! మీ పిచ్చి గాకుండా బోతే పిచ్చి కుక్కను ఊళ్లో బెట్టుకుని ఎవురైనా కాపరం చేస్తారా?'' అని గూటిస్తి.

'నువ్వడగతా వుండేది బలే బాగుండాదన్నా!'' అయినా ఏం జెయ్‌మంటావు సెప్పు? పోనీ ఆ కుక్క ఊళ్ళో కెట్టొచ్చిందో తెల్సునా?'' అనడిగె.

నాకేం దెల్సు? నన్నెట్టుగా మొకం బెట్టే కుందికి వాడు గెవనించి—

"అట్టా మాదిరొచ్చిన కుక్క యిట్టా మాదిరవతిందని ఎవుడూ కల్లో గూడా అనుకోలేదన్నా? తొలీతగా అది ఊళ్లో అడుగు బెట్నెప్పడు పిలగోణ్ణే మూణ్ణీ పెద్దోణ్ణే మూణ్ణీ 'కుయ్ కుయ్' మంటా ముందురి కొచ్చేది. ముంగాళ్లను పాదాల మిండికి పొసేది. సాష్టాంగబడి దణ్ణం బెట్టా వుండావన్నిట్టుగా మణిసి మొకం కల్లా సూసేది.ఆ దెబ్బతో మణిసి గుమ్మయిపోతాడు. అయ్యోపాపం! అనుకుంటా దానికల్లా సొస్తే సాలు. ఎట్టా గెవనించేదో గెవనించేది. లేసి తోకాడిస్తా 'కుయ్ కుయ్' మంటా ప్రెదచ్చినం జేసినట్టు మణిసి సుట్టూరా సుట్టకలాడేది!''

## ప్రియురాలు

"ప్రపంచ పటాన్ని పట్టుకుని అలా ముద్దులు పెట్టుకుంటావేంటి?'' అడిగాడు 'యాసిన్' సంపత్‌ని.

"అవును. నా ప్రియురాలే నాకు ప్రపంచం'' జవాబిచ్చాడు సంపత్.

కె.ఎల్.డి.జి.గురుప్రకాష్

ఇట్టా మాదిరి వారం తిరగకముందే ఊళ్ళో వాళ్ళందర్నీ మంచి జేసుకుండె!

ఆ ముదిగారంతో దగ్గిర జేర్చే కుందికి మూతుల్నాకేదానికి మొదలుబెట్టె!

"కుక్కలేగాదు యిట్టా జాతి మణుసులు గూడా వుండార్లేరా? నువ్వు జెప్పు!" అంటే—

"అదే గదా సెప్పేది. అయితే వొగటన్నో ముదిగారం కుక్క మూతుల్నాకేదే గానీ తింటా వుణ్ణా అది సేతిలో వుణ్ణా అంత పెట్టేగాని తినేది గాదన్నో!

ఆ దెబ్బతో దాని మంచివతం ఊరంతా యాపించిపాయ

"కుక్కంటే అట్టుండ్రేలా? నట్టింట కూసాన బెట్టే ఏవుండాది. వంటింట్లో పాణుకోబెట్టే ఏం వుండాది? కన్నీరు కంటి సూపేగానీ కవళం ఆశిస్తుందా? మల్లా ఊళ్ళో ఉండాయి కుక్కలు! ఎందుకు? యావార్తే సాలు. ఎగరేసుకోని పోతాయి.'

ఊళ్ళో ఏ నోట్లో యిందావన్నా యిదే మాటన్నా!

దినాలు గడ్చె. వారాలు గడ్చె. నెలలు గడ్చె. ఊళ్లో వాళ్ళందురికీ ఆ కుక్కమింద శానా గురి కుదిరె. అది యింట్లో వుంటే తలుపులు మూసేది గూడా మర్చిపోతా వుండ్రి.

ఏంజెయ్ మంటావ్ సెప్పన్నా? దానెమ్మా వాయార్ది యిట్టా మాదిరి నమ్మించి నమ్మించి తినే దానికి మొదలుబెట్టె ఆ యింట్లో ముద్ద సంకటి తినె. ఈ యింట్లో ముద్ద బెల్లం లగాయించేసే! అంటా వుండంగానే దాని రెట్ట మదం అట్టాసంగా పెరిగిపాయ. ఇప్పుడు సూస్తా సూస్తా వుండంగానే

## వింటాను

నీవెప్పుడూ మీ భార్య మాటే వింటావటగా! అడిగాడు రావుశ్రీ కరుణశ్రీని. "ఎవరన్నా రామాట! నేను టి.వి., రేడియో మాటలు కూడా వింటాను" అమాయకంగా చెప్పాడు కరుణశ్రీ.

కె.ఎల్.డి.జి.గురుప్రకాష్

నువ్వు జూస్తే మాత్రం నన్నేం జెయ్‌బోతావులే? అన్నిట్టుగా దొరికింది దొరికినట్టుగానే నోటగ్గర్చుకోని పోతావుండాది. 'ట్టా మాదిరి తినితినీ దానికి బాగా మదవెక్క. నువ్వన్నెట్టుగా మదం ముదిరేకుందికి పిచ్చెక్కినట్టుండాది.

ఇప్పుడిట్టా మాదిరి వరసబెట్టి కరస్తా వుండాది.

"అదేరా నేను అడగతా వుండేది? వరసబెట్టి కరస్తా వుంటే వాయీ నోరూ రెండూ మూసుకని ఎట్టుండార్రా? ఊరాంతా వొగిటైతే 'అదెటువంటి పిచ్చి బట్టిందైనా తప్పించుకోని పొయ్యేదానికి దావి తరవవుతందంటావా?"

"అయితే ఆమాత్రం మాకు తెల్దంటావో?"

"తెలిస్తే ఎందుకు గమ్మునుండార్రా?"

"అన్నా! అది వాళ్ల కుక్క యిళ్ళ కుక్క గాదన్నా! మన ఎమ్మెల్లే మేనల్లుడి కుక్క గదన్నా? లేకుండా బోతేనా?..."

ఆ మాటినేకుందికి నా నోట్లోమాట నానోట్లోనే వుండిపాయ. నొళ్ళన్నే వుడికిపాయ. అది ఎమ్మెల్లే మేనల్లుడి కుక్క గాకుండా బొయ్యుంటే. ఈళ్ళ ప్రెతాపం. పెనువూరు పేట దాటి పొయ్యుండు. లేకుండానే పాపం! వర్సబెట్టి కరిపించుకుంటా వుంటారు. ఈళ్ల కెట్టా జెప్పాల్నో తోసక రాంచేవు ఆలోసిస్తి! ఆమిందట—

"విజివే! విజివేరా ఎంగ్రెడ్డి! అది ఎమ్మెల్లే మేనల్లుడి కుక్క గాకుండా యింకెవురి కుక్కయినా అయ్యుంటే దానిగెతి కుక్కల గెతయ్యుండు. ఆడి దాకా బాగానే వుండాది. అయితే యిప్పుడొక సిన్న లిటిగేసనొచ్చి పడెగదరా!"

"లిటిగేసనా? యిప్పుడు మనకేవన్నా బూవులు బావులు కొంటా వుండావా? అమ్మతా వుండావా? పిచ్చి కుక్క గరిస్తే సూది మొందు కేందన్నా లిటిగేసన్!"

"వారే అబ్బోడా! పిచ్చి కుక్క కరిస్తే సూది మొందు లుండాయ్. ఇది సాదారాణ వయిన పిచ్చి కుక్క కాదుగదరా? దీనికి రాజకీయం గాల్దగిలిందే! ఈ గాల్దగిల్నె పిచ్చికుక్కలకు సాదారణ పిచ్చి కక్కుల మందు పన్జెయదు గదరా? ఆ మొందు కనిపట్టే దానికి శానామంది శతపోర్తా వుండారు. ఆయరవ దాకా వుండాలంటే అబ్బోడిగెతి ఏవయితిందో! ఏవో గదరా? అంటి.

ఎంగ్రెడ్డి మొకాన కత్తేటుకు నెత్తురు సుక్క లేదు.

నేను మాత్రం కలిగినోడి కుక్క జోలి గ్గూడా పోలేని మా ఊరి తత్వానికి రెండు సేతులెత్తి దణ్ణం పెడ్తి!


మీరు
కోరుకోనేది
సక్సెస్‌ఫుల్ నవలా?
బెస్ట్ నవలా?

K standsfor knowledge
i.e. Kommanapally



బెస్ట్ నవల కేరక్టర్ కూడా ....!

సక్సెస్‌ఫుల్ నవల లక్షణం
రీడబిలిటి



S stands for Success
i.e. Suryadevara

ఈ ఇద్దరి
సీరియల్స్
అతి త్వరలో